khushiyaan lutao crazy kehlao
are you crazy enough to make the world happier?
KNOW MORE



Digital Marketing:
To Advertise in the site
Contact No:+91 9603462716
digitalmarketing@sakshi.com



# నాట్స్ సంబరాలకు ముఖ్య అతిథిగా నాందెడ్ల మనోహర్



డల్లాస్ (టెక్సాస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ నాందెడ్ల మనోహర్ ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆ కమిటీ కార్యవర్గం ఆదివారం వెల్లడించింది. ఆ సంబరాలపై నాట్స్ కమిటీ కార్యవర్గం డల్లాస్‌లో ఆదివారం సమావేశమై చర్చించింది. అనంతరం ఒక ప్రకటన విడుదల చేసింది. జూలై 4 నుంచి 6వ తేదీ వరకు లాస్ కాలినాస్‌లోని ఇర్వింగ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే ఈ వేడుకలకు స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ప్రత్యేక అతిథిగా పాల్గొంటారని తెలిపింది. అలాగే ప్రారంభ వేడుకల్లో భాగంగా శ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామిజీ ఈ సంబరాలకు విచ్చేస్తారని పేర్కొంది.



మూడు రోజులపాటు జరిగే ఆ వేడుకల్లోగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. నూతనంగా నాట్స్ బృందంలో చేరిన సభ్యుల వివరాలను ఈ సందర్భంగా నిర్వాహకులు పరిచయం చేశారు. నాట్స్ బృందంలో నూతన చేరిన సభ్యుల సంఖ్య140 కి చేరిందని తెలిపింది. ఈ సంబరాల్లో పాలుపంచుకోవాలనుకునేవారు వెబ్‌సైట్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్.పీ. బాల సుబ్రహ్మణ్యం నేతృత్వంలో పాడుతా తీయగా మొట్టమొదట సారిగా అమెరికాలోని వివిధ నగరాల్లో నిర్వహిస్తున్నట్లు నాట్స్ వెల్లడించింది.

e-paper
click to download
RummyCircle.com
PICK OR DROP
Bonus*
PLAY RUMMY NOW
*T&C Apply
Download సాక్షి Toolbar